keratam.in www.digital.keratam.in

# కెరటం

సోమవారం, 05 జూన్ 2023 పేజీలు 08

లక్షగొంతుకల రణన్నినాధమే

ప్రజాగర్జన సభ

- ప్రజా సమస్యల ఎజెండాను పాలకులముందు ఉంచుతాం
- బహిరంగసభతో పాలకులకు వణుకుపుట్టిద్దాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- 'ప్రజాగర్జన బహిరంగ సభ' ప్రచార వాల్పోస్టర్ను ఆవిష్కరించిన సిపిఐ నేతలు
- నియోజకవర్గంలో విస్తృత ప్రచారం

2

## శాంతిభద్రతల

# పరిరక్షణ ధ్యేయంగా..



## నేర రహిత సమాజమే లక్ష్యంగా..

- తెలంగాణ పోలీసుల కృషి అభినందనీయం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు
- పోలీస్ సురక్ష దినోత్సవం

**శామ్, జూన్04(కెరటం ప్రతినిధి)**

సమాజ హితం కోరుతూ శాంతిభద్రతుల పరిరక్షణ ధ్యేయంగా నేర రైతు సమాజం కోసం తెలంగాణ పోలీసులు అందిస్తున్న కృషి అభినందనీయమని పినపాక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సారధ్యంలో నిర్వహించిన సురక్ష దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజం బాగుండాలంటే ప్రజలు సుఖశాంతులతో జీవించాలంటే ముఖ్యంగా పోలీసులు అందిస్తున్న సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో పోలీసు శాఖ ఎంతో పటిష్టమైన సేవలను అందిస్తుందని ముఖ్యంగా సమాజంలో శాంతి భద్రత పరిరక్షణలో నిత్యం అలుపెరగని శ్రామికుల్లాగా పోలీసులు ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. దేశానికి దిక్సూచిగా తెలంగాణ పోలీసులు నిలిచారని వారి సేవలను కొనియాడారు. పోలీస్ శాఖ నిర్వహించిన సురక్ష దినోత్సవంలు ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములే విజయవంతం చేయటం గర్వించదగ్గ విషయమని





అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువకులు మావోయిస్టుల చర్యలకు ఆకర్షితులై వారు అడవి బాట పట్టకుండా పోలీసుల చేపడుతున్న అనే సంక్షేమ చర్యలకు వెను దిరిగి వస్తున్నారని అన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతంలోని చత్తీస్గడ్ రాష్ట్రంలో మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉందని ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ పోలీస్ యంత్రాంగం చేపట్టిన చర్యలకు మన జిల్లాలో గాని తెలంగాణ రాష్ట్రంలో గాని మావోయిస్టులు అడుగుపెట్టడానికి ఆలోచిస్తున్నారని అన్నారు. గడిచిన దశాబ్ద కాలంలో 767 మంది మావోయిస్టులను అరెస్టు చేయడం కాకుండా పోలీసులు చేసిన కృషి ఫలితంగా 203మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారని అన్నారు. జిల్లాలోని పూర్తి ఏజెన్సీ గ్రామాల్లో వెనకబడిన మారుమూల గిరిజన గ్రామాలతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 75 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి 60 వేల మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి రూ.75 లక్షల ఖరీదుతో మందులను పంపిణీ చేశామన్నారు. ఒకవైపు శాంతి భద్రతలను పరిరక్షించడంతోపాటు గిరిజన గ్రామాలు ప్రజల సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్లు తాగునీరు కల్పించామన్నారు కల్పించామని అన్నారు ప్రధానంగా తాగునీరు కలుషితమై పల్లె జనానికి వ్యాధులు సంక్రమిస్తున్న క్రమంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 200400 వాటర్ ఫిల్టర్లు, పిల్లల విద్యాభివృద్ధి కోసం 2500 స్టడీ లైట్లు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు 250 వాలీబాల్ కిట్లు, 128 ఎల్ఈడి టీవీలు ,6500 దోమతెరలు, 650 మందికి దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన విధానాలతో శాంతి పద్ధతుల పరిరక్షణలో డిజిపి అంజన్ కుమార్ నేతృత్వంలో జిల్లా పోలీస్ శాఖ అంకితభావంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, భద్రాచలం ఐటిడిఏ పిఓ గౌతం పొట్రు, కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, అశ్వరావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ,జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్షగొంతుకల రణన్నినాధమే

# ప్రజాగర్జన సభ



- ప్రజా సమస్యల ఎజెండాను పాలకులముందు ఉంచుతాం
- బహిరంగసభతో పాలకులకు వణుకుపుట్టిద్దాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- 'ప్రజాగర్జన బహిరంగ సభ' ప్రచార వాల్పోస్టర్ను ఆవిష్కరించిన సిపిఐ నేతలు
- నియోజకవర్గంలో విస్తృత ప్రచారం




**శామ్, జూన్04(కెరటం ప్రతినిధి)**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకొని జూన్ 11న నిర్వహిస్తున్న ప్రజాగర్జన బహిరంగ సభ లక్ష గొంతుకల రణన్నినాధమని, పాలకులు ప్రజా సమస్యల ఎజెండాపై స్పందించకుంటే పోరాట ఉధృతిని పెంచి పాలకుల్లో వణుకుపుట్టిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. జూన్ 11న భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగ సభ ప్రచార వాల్ పోస్టర్లు, కరప్రతాలను ఆదివారం చుంచుపల్లి మండలం, గౌతంపూర్ కాలనీ సింగరేణి కార్మిక ప్రాంతంలో ఆవిష్కరించి విడుదల చేశారు. అనంతరం మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, పెనుబల్లి, పెనగడప, ఇంక్లైన్ల ఏరియా, ఉమ్మడి చుంచుపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలు, బస్తిలు, కార్మిక క్షేత్రాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ, పోడు సాగుదారులకు పట్టాలు, రాజ్యాంగ, లౌకిక వ్యవస్థల పరిరక్షణ ఎజెండాగా బహిరంగసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. బిజెపి పాలనలో ప్రజల్లో అభద్రతాభావం నెలకొందని, ఈ పరిస్థితిలో ప్రజలందరూ ఏకమై దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతిపరులు, అక్రమాలర్కులకు బిజెపి అండగా నిలుస్తోందని, ప్రజలకు చెందాల్సిన సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. హిందుత్వ ఎజెండాతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజ్యాంగ, లౌకిక వ్యవస్థ బ్రస్టుపట్టిస్తున్నారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిందని, కార్మిక చట్టాలను రద్దుచేసి వారి హక్కులను కాలరాస్తున్నారని, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలతో ప్రజల నడ్డివిరుస్తున్నారని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలో 2.99లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రకటించిన కేసీఆర్ సర్వేతోనే కాలం వెల్లదీస్తున్నాడని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల క్రమబద్దీకరణ, పోడు భూముల సమస్య, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యను ఏండ్లు గడుస్తున్నా పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎజెండాగా చేసుకొని జూన్ 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో లక్ష మందితో రాష్ట్ర స్థాయి ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీలు, సంఘాలకతీతంగా ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు జి.వీరస్వామి, వట్టికొండ మల్లికార్జున్రావు, కె.రత్నకుమారి, నాయకులు తోట రాజు, గుమ్మడి సాగర్, సంపతావు, రాంచందర్, సలిగంటి బాబు, బాగం మహేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.




# చురుకైన జీవన శైలికి న్యూట్రిషన్ సెంటర్

- మన ఆరోగ్యం మనం తీసుకునే బ్రేక్ ఫాస్ట్ మీద ఆధారపడి ఉంటుంది
- న్యూట్రిషన్ సెంటర్ అధినేత జ్యోతి జగన్
- ఘనంగా ప్రారంభమైన జ్యోతి జగన్ న్యూట్రిషన్ సెంటర్
- హాజరైన పలువురి ప్రముఖులు, వైద్యులు



**శామ్, జూన్04(కెరటం ప్రతినిధి)**

చురుకైన జీవన శైలి కోసం న్యూట్రిషన్ సెంటర్ ఏర్పాటు చేశామని, మన ఆరోగ్యం మనం తీసుకునే బ్రేక్ ఫాస్ట్ మీద ఆధారపడి ఉంటుందని న్యూట్రిషన్ సెంటర్ అధినేత జ్యోతి జగన్ తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ దమ్మపేట సెంటర్ నెహ్రూ నగర్ నందు ఆరోగ్యమైన చురుకైన జీవన శైలి కోసం "జ్యోతి, జగన్ " ఆధ్వర్యంలో ఆదివారం న్యూట్రిషన్ సెంటర్నీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఈఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ బి.యస్ రావు, సురేష్ పాండ్య, మాలు నాగేశ్వరావు, రమేష్ రాథోడ్, రామ రాజేష్లు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమములో జ్యోతి జగన్ మాట్లాడుతూ.. మన ఆరోగ్యం అనేది మనం తీసుకునే మంచి బ్రేక్ ఫాస్ట్ మీద ఆధారపడి ఉంటుందన్నారు. ఆరోగ్యం, సరైన ఆహారపు అలవాట్లు గురించి తెలుసుకోవడానికి, ఆరోగ్యంగా ఆనందంగా జీవితం గడపడానికి, ఆరోగ్యకరమైన నూతన స్నేహితులను కలవడానికి ఉంటుందన్నారు. తమ సేవలు వెయిట్ మేనేజ్మెంట్, కండను పెంచుకోవడం, శక్తిని పెంచుకోవడం, చర్మ ఆరోగ్యం, జీర్ణాశయ ఆరోగ్యం, మహిళల ఆరోగ్యం, పిల్లలకు పోషకాహారం వంటివి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిగా ప్రజలకు ఏటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా అందరూ కూడా హైదరాబాదు వెళ్లడం అనేక ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న సమస్యలు చూసి తాను అనేక ట్రైనింగ్ క్లాస్లలో పాల్గొని నైపుణ్యం సంపాదించుకుని అందరినీ దృష్టిలో పెట్టుకొని స్వతహాగా న్యూట్రిషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి ఫలితాలు ఉంటాయని, ఆశక్తి కల వారు సంప్రదించాలని న్యూట్రిషన్ సెంటర్ అధినేత జ్యోతి జగన్ తెలిపారు.



## ఒడిస్సా రైలు ప్రమాదం

# అత్యంత విచారకరం

- ప్రమాదంలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలి
- టివిపిఎస్ వ్యవస్థాపకులు, విజేపిసి రాష్ట్ర చైర్మన్ సతీష్ గుండపునేని
- తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ
- ప్రమాద మృతులకు కొవ్వొత్తులతో ఘన నివాళి



**శామ్, జూన్04(కెరటం ప్రతినిధి)**

ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ రైల్వే స్టేషన్ నందు శుక్రవారం మూడు రైలు ఢీకొన్న దుర్ఘటనలో సుమారు 300 మంది మృతి చెందడం, 1000 మందికి పైగా గాయపడటం పట్ల తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పి ఎస్) వ్యవస్థాపకులు, వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్(వి జేఏసి) సతీష్ గుండపునేని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆదివారం మున్నేరు వాగు బ్రిడ్జి నుండి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకేసారి మూడు రైళ్లు ప్రమాదానికి గురి కావడం, సుమారు 300 మంది మరణించడం, 1000 మంది గాయాల పాలవడం రైల్వే చరిత్రలో మూడవ అతిపెద్ద ప్రమాదంగా నమోదు కావడం చాలా బాధాకరమని అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు రైల్వే శాఖ 20 లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైల్వే శాఖ మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి, దివ్యాంగ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మాలోత్ జగ్గు దాస్, సంఘ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్, కళా బాబు రెడ్డి, నాగేశ్వరరావు, సాయిబాబా, గట్ల రమేష్, శైలజ, సున్నం కరుణాకర్, చాంద్ పాషా, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.






## అభివృద్ధికి నోచుకోని గార్ల, రాంపురం

- దశాబ్ది ఉత్సవాల్లో దగాపడ్డ పోరాటాల పురిటిగడ్డ
- పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి
- ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్
- బ్రిడ్జి సాధన కమిటీ ఆధ్వర్యంలో జలదీక్ష

**శామ్, జూన్04(కెరటం ప్రతినిధి)**

గార్ల ,రాంపురం పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ గార్ల మండల అధ్యక్షుడు అజ్మీరా వెంకన్న ఆధ్వర్యంలో బ్రిడ్జి సాధన కమిటీ జల దీక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జిని నిర్మాణం వెంటనే చేపడతామని చెప్పిన గత ప్రజా ప్రతినిధులు దశాబ్ది కాలం అయినా కూడా ఇప్పుడు వరకు నిర్మాణం మొదలు పెట్టకపోవడం చాలా బాధాకరం అన్నారు. వర్షాకాలంలో ఈ బ్రిడ్జి పైనుండి 10 పైన గిరిజన తండాలు వారి నిత్యవసరాలు కొరకు ప్రయాణిస్తూ ఉంటారని, ఈ గిరిజన తండాలు కూత వేటు దూరంలో ఉన్న గార్లకి రావడానికి 24 కిలోమీటర్లు చుట్టూత తిరిగి రావాల్సి వస్తుందన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, గర్భిణీ స్త్రీలు మరియు ప్రజలు వారి నిత్యావసరాల కొరకు బ్రిడ్జి పైనుండి రాలేక చాలా ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూలుకి దూరమై దీని పరిణామంగా విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నార న్నారు. రైతులు ఎరువులు తీసుకెళ్లడానికి ఆర్థిక భారం పెరుగుతోందని, గర్భిణి స్త్రీలు అత్యవసర చికిత్స కొరకు 108 వాహనాలు రాలేక ప్రాణాపాయి స్థితిని ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పాలకులు, రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి దశాబ్ది ఉత్సవ వేడుకలకు పెట్టే వృధా ఖర్చులకు బదులు ఇలాంటీ గ్రామ బ్రిడ్జి నిర్మాణాలకి కేటాయించగలిగితే చాలా బాగుంటుందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో బీఎస్పీ అధికారంలో వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం చేసి రాంపురం ప్రజల అభివృద్ధికి తోడ్పడతామని చెప్పారు. ప్రజలారా ఇకనైనా మనం చైతన్యమై మన మన బహుజన రాజ్యాన్ని మనమే సాధించుకొని మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, బీఎస్పీ మండల నాయ కులు వాగ్య, రాం కుమార్, నవీన్, సంపత్ మరియు బ్రిడ్జి సాధన కమిటీ నాయకులు కొమరాజు జగదీష్, రామగిరి శ్రీను, ఆడెపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పేదల ఆధీనంలో ఉన్న భూములకు ప్రభుత్వమే కల్పించుకొని

## పట్టాలు జారీ చేయాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, జూన్04(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ పట్టణ పరిధిలోని 727 సర్వే నెంబర్ లో పేదల ఆధీనంలో ఉన్న భూములకు ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టాలు జారీ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి రేవంత్ నగర్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం సర్వే నిర్వహించి బీపీఎల్ కింద వారికి గుర్తించి వారికి యాజమాన్య హక్కులు కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఒకొక్క కుటుంబానికి నివాసయోగ్యనికి అనుకూలంగా స్థలం కేటాయించాలన్నారు. అదేవి ధంగా 120 కుటుంబాలకు ఇల్ల స్థలాలు వచ్చే వరకు బీఎస్పీ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈప్రాంతాన్ని నమ్ముకొని జీవిస్తున్న స్థానికులకు నివసిం చేందుకు సరైన గూడు కూడా లేదని ఆవేదన వ్యక్తంచేశారు.అధికారులు వెంటనే స్పందించి ప్రతీ ఒక్కరికీ యాజమాన్య హక్కులు కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, వానపా కుల రాంబాబు,అరిగే గోపికృష,అజ్మీరా లక్ష్మణ్,బోడ నిర్మల తదితరులు పాల్గొన్నారు

